# 50- అసత్య ప్రమాణం చేయుట కఠినంగా నివారించబడింది

عن عبد الله بن مسعود ﵁ أن النبي ﷺ قال: **من حلف على مال امرئ مسلم بغير حق لقي الله وهو عليه غضبان، قال: ثم قرأ رسول الله ﷺ مصداقه من كتاب الله:**

﴿**إِنَّ الَّذِينَ يَشْتَرُونَ بِعَهْدِ اللهِ وَأَيْمَانِهِمْ ثَمَنًا قَلِيلًا أُولَئِكَ لاَ خَلَقَ لَهُمْ فِي الْآخِرَةِ وَلاَ يُكَلِّمُهُمُ اللهُ وَلاَ يَنْظُرُ إِلَيْهِمْ يَوْمَ الْقِيَامَةِ وَلاَ يُزَكِّيْهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيْمٌ**﴾ آل عمران ٧٧

అబ్దుల్లాహ్ బిన్ మస్ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖన ప్రకారం, ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారుః "**ఎవరయితే ఒక ముస్లిం వ్యక్తి సొమ్ముపై అన్యాయంగా ప్రమాణం చేస్తాడో, అతడు అల్లాహ్ ను కలుసుకున్నప్పుడు అల్లాహ్ అతని పట్ల కోపంగా ఉంటాడు**". మళ్ళీ ప్రవక్త ﷺ దీనికి ఆధారంగా ఈ ఖుర్ఆన్ ఆయతు పఠించారుః {**ఇక ఎవరు అల్లాహ్ కు చేసిన వాగ్దానాన్ని, తమ ప్రమాణాలను స్వల్పమైన వెలకు విక్రయిస్తారో, వారికి పరలోకంలో ఏ భాగమూ లేదు. ప్రళయం రోజున అల్లాహ్ వారిని పలుకరించడు. వారి వైపు చూడడు. వారిని పరిశుద్ధులుగా చెయ్యడు. పైగా వారికి అత్యంత బాధకరమయిన శిక్ష పడుతుంది**" (3: సూరె ఆలె ఇమ్రాన్: 77). (బుఖారి, ముస్లిం).

عن أبى أمامة ﷺ أن رسول اللهﷺ قال: **ن اقتطع حق امرئ مسلم بيمينه فقد أوجب الله له النار وحرم عليه الجنة** فقال رجل: وإن كان شيئا يسيرا يا رسول الله؟ قال: **وإن كان قضيبا من أراك**

ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారని, అబూ ఉమామ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**ఎవరయితే ఒక ముస్లిం వ్యక్తి హక్కును తన అసత్య ప్రమాణంతో అపహరించుకుంటాడో అతనిపై నరకం విధి చేసి, స్వర్గాన్ని అల్లాహ్ నిషేధించాడు**". ఒక వ్యక్తి లేచి 'ఒక వేళ అది చిన్న వస్తువు అయి ఉంటే?' అని అడిగాడు. అప్పుడు ప్రవక్త ﷺ చెప్పారుః "**అవును అది ఒక చెట్టు యొక్క చిన్న ముక్కయినా సరే**" (**అపహరించుకుంటే అతని స్థానం నరకం**). (ముస్లిం).

عن عبد الله بن عمرو ﷺ عن النبيﷺ قال: **الكبائر: الإشراك بالله، وعقوق الوالدين،**

**وقتل النفس، واليمين الغموس**

ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారని, అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ ఉల్లేఖించారుః **"అల్లాహ్ తో సాటి కల్పించుట, తల్లిదండ్రుల పట్ల అవిధేయత, హత్య చేయుట మరియు 'యమీనె గమూస్' ఘోరమయిన పాపాల్లో లెక్కించబడుతాయి"**. (బుఖారి).

وفي رواية: أن أعرابيا جاء النبيﷺ فقال: يا رسول الله ما الكبائر؟ قال: **الإشراك بالله** قال: ثم ماذا؟ قال: **اليمين الغموس** قلت ما اليمين الغموس؟ قال: **الذي يقتطع مال امرئ مسلم.**

మరొక ఉల్లేఖనంలో ఇలా ఉందిః 'ఒక గ్రామీణుడు ప్రవక్త వద్దకు వచ్చి 'ఘోరమయిన పాపాలు 'ఏమిటి?' అని అడిగాడు. దానికి ప్రవక్త ﷺ **"అల్లాహ్ తో ఇతరుల్ని సాటి కల్పించుట"** అని బదులిచ్చారు. అతను ఇంకా 'ఏవి? అని అడిగాడు. "**'యమీనె గమూస్'** అని **ప్రవక్త** ﷺ చెప్పారు. 'యమీనె గమూస్' అంటేమిటి అని అడగ్గా,**"అన్యాయంగా ఒక ముస్లిం వ్యక్తి సొమ్మును అపహరించుకొనుటకు అసత్య ప్రమాణం చేయుట"** అని నముదాయించారు ప్రవక్త ﷺ.

## విశేషాలుః

1- అసత్య ప్రమాణాలతో ముస్లిం సోదరుని సొమ్మును అపహరించు కొనుట కఠినంగా నిషేధించబడినది.

2- అలా చేయువానికి కఠిన శిక్ష ఉంది. అతని ఆ అసత్య ప్రమాణం అతన్ని నరకంలో పడేస్తుంది.

3- ఇలాంటి దుర్గుణం నుండి అతిదూరంగా ఉండుట కూడా తప్పనిసరి.